క్లుప్తంగా

జగనన్నకు అండగా ఉందాం



కదవకల్లులో గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

పుట్లూరు: పేదల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న జగనన్నకు అండగా ఉందామని రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. మంగళవారం కదవకల్లులో గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు మందు ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. అనంతరం గ్రామ సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు ఎంపీపీ భూమిరెడ్డి రాఘవరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నాగేశ్వరరావు, నాయకులు నాగేశ్వర రెడ్డి, నాగముని, రామేశ్వరరెడ్డి, వెంకటరామి రెడ్డి, గోపాల్‌రెడ్డి, జయరామిరెడ్డి, ఓబుళరాజు (పెద్దోడు), మల్లికార్జున, బయన్నపాల్గొన్నారు.

సుగాలి వీధిలో చోరీ

తాడిపత్రి అర్బన్: స్థానిక విజయనగర్‌కాలనీ సుగాలి వీధిలోని ఓ ఇంటిలో మంగళవారం చోరీ జరిగింది. రామకృష్ణానాయక్ గత శని వారం ఇంటికి తాళం వేసి కుటుంబంతో కలిసి పామిడికి వెళ్లాడు. మంగళవారం ఉదయం రామకృష్ణానాయక్ ఇంటి తలుపులు తెరిచి ఉండటంతో అతడి బావమరిది సమాచారం ఇచ్చాడు. వెంటనే ఇంటికి చేరుకున్న బాధితుడు బీరువాలో ఉన్న బంగారు, 30 తులాల వెండి ఆభరణాలతో పాటు రూ.1.30 లక్షల నగదు మాయమైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

సజావుగా మండల మీట్



సభలో మాట్లాడుతున్న ఏపీ రామకృష్ణుడు

యల్లనూరు: మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ గంగాదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం సజావుగా జరిగింది. అధికారులు తమ శాఖల ప్రగతిని చదివి వినిపించారు. మండల గ్రాంటుతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని జెడ్పీటీసీ సభ్యుడు భోగతి ప్రతాప్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరిస్తామని అధికారులు చెప్పారు. వైస్ ఎంపీపీ రంగయ్య, ప్రజాప్రతినిధులు, తహసీల్దారు సుమతి, ఎంపీడీఓ వీరరాజు, అధికారులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

పెద్దవడుగూరు: రైతుల సౌలభ్యం కోసం గుత్తి, తాడిపత్రిలో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తాడిపత్రి మార్కెట్‌యార్డు చైర్మన్ హరినాథరెడ్డి, మార్కెటింగ్ ఏడీ సత్యనారాయణ చౌదరి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఆర్బీకేలో పత్తి రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పత్తి క్వింటాకు రూ.7,020 గిట్టుబాటు ధర అందిస్తోందన్నారు. పత్తి నాణ్యతను బట్టి ధర ఉంటుందన్నారు. జెడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, నాయకులు శేషారెడ్డి, కృష్ణారెడ్డి, తాడిపత్రి సహాయ మార్కెట్ పర్యవేక్షకులు ఆనంద్, రామచంద్రుడు, కుళ్లాయప్ప పాల్గొన్నారు.

సేవాభావం అలవర్చుకోవాలి

గుత్తి: ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని డిప్యూటీ డీఈఓ శంకర్ ప్రసాద్ అన్నారు. పట్టణంలోని కొత్తూరు అనాథాశ్రమంలో మంగళవారం బలిజ సంఘం, బలిజ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో అనాథ పిల్లలకు నిత్యావసరాలతో పాటు తువాళ్లు పంపిణీ చేశారు. సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు మారాకులు రమణ, శ్రీకరం గోవిందరాజులు, సీనియర్ నాయకులు పగడాల శ్రీనివాసులు, బాలరాజు రాయల్, ఆముదాల గిరిధర్, నాగరంగ ప్రసాద్, రంగరాయల్, గంగాధర్, మంజు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య



మృతుడు సుజయ్

గుంతకల్లుటౌన్: తండ్రి మరణంతో కుదేలైన ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన మేరకు... కొనకొండ్ల ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న సుజాత, బ్యాంక్ విశ్రాంత ఉద్యోగి లక్ష్మీనారాయణ దంపతులకు ఇద్దరు కుమారులు. వీరిలో రెండో కుమారుడు సుజయ్ సాయిచంద్ర (18) గుంతకల్లులోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ సెకండియర్ చదువుతున్నాడు. మూడేళ్ల క్రితం దీపావళి నాడు అనారోగ్యంతో లక్ష్మీనారాయణ మృతి చెందాడు. అప్పటి నుంచి తీవ్ర మనోవేదనకు లోనైన సుజయ్ ముభావంగా ఉంటూ వచ్చాడు. మంగళవారం మధ్యాహ్నం భోజన సమయమైనా బెడ్‌రూమ్ నుంచి సుజయ్ బయటకు రాకపోవడంతో అమ్మమ్మ వెళ్లి తలుపు తట్టి పిలిచింది. ఎలాంటి స్పందన లేకపోవడంతో చుట్టుపక్కల వారిని అప్రమత్తం చేయడంతో వారు అక్కడకు చేరుకుని బలవంతంగా తలుపులు తీసి లోపలకు ప్రవేశించారు. అప్పటికే ఉరికి విగతజీవిగా వేలాడుతున్న సుజయ్‌ను చూసి కిందకు దించారు. తల్లి సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు సీఐ రామసుబ్బయ్య వెల్లడించారు.

జగనన్న పాలనలో ఇంటింటా సంక్షేమ కాంతులు

• ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి



సచివాలయంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

గుంతకల్లుటౌన్: ఏపీ సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి అమలు చేసిన నవరత్నాలతో ఇంటింటా సంక్షేమ కాంతులు విరజిల్లుతున్నాయని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి తెలిపారు. పట్టణంలోని 5,6 వార్డుల కౌన్సిలర్లు ఎనుముల భాస్కర్, దర్గా చెన్నమ్మ ఆధ్వర్యంలో వార్డు సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయం బయట వైఎస్సార్‌సీపీ జెండాను ఎమ్మెల్యే ఎగురవేసి వందనం చేశారు. అనంతరం సచివాలయంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత జగనన్నదేనన్నారు.ఈ పథకాలు నిరంతరంగా కొనసాగాలంటే మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలియజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, కమిషనర్ మల్లికార్జున, మున్సిపల్ మాజీ చైర్మన్ రామలింగప్ప, పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకప్ప, జేసీఎస్ కన్వీనర్లు జింకల రామాంజనేయులు, ఎండీ.ఖలీల్, కౌన్సిలర్లు సుధాకర్, నగేష్, కోఆప్షన్‌సభ్యులు ఫ్లయింగ్‌మాబు, నూర్‌నిజామి, వార్డు ఇన్‌చార్జ్‌లు దర్గానాయుడు, పీఎస్.మస్తాన్ పాల్గొన్నారు.

గుత్తి: మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు సచివాలయం(గుత్తి ఆర్ఎస్)లో మంగళవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైస్ చైర్‌పర్సన్ బిందె వరలక్ష్మి, కమిషనర్ శ్రీనివాసులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సచివాలయ ఆవరణలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి, పట్టణ కన్వీనర్ పీరా, జిల్లా కార్యదర్శి గురు ప్రసాద్‌యాదవ్, జిల్లా నాయకులు మధుసూదన్ రెడ్డి, రాజ్‌కుమార్ రెడ్డి, సీపీ రంగారెడ్డి, మధు పట్టణ సచివాలయ కన్వీనర్ రంగస్వామి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పామిడి: జీ కొట్టాల గ్రామంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూధన్‌రెడ్డి గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. ఈఓఆర్డీ బీవీ శశికళ, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్, వైస్ ఎంపీపీ కాయల మహేష్, ఎంపీటీసీ మజ్జిగ రాజశేఖర్, సర్పంచ్‌లు పెరమసాని లక్ష్మమ్మ, వై సూర్యనారాయణ, ఆర్‌సీ వెంకట్రామిరెడ్డి, రమేష్‌రెడ్డి, ఓబులేసు పాల్గొన్నారు.

యల్లనూరు: చింతకాయమంద–1 సచివాలయంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు భోగతి ప్రతాప్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. సచివాలయ కన్వీనర్ విజయ్, ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక అధ్యక్షుడు ఓబులేసు, బలహీన వర్గాల సేవా సమితి అధ్యక్షుడు సూర్యనారాయణ, ఎమ్మార్పీఎస్ నేత బాలనరసింహులు, వైఎస్సార్‌సీపీ నాయకులు నాగరంగయ్య, వెంగమునిగారి రమణ, రామాంజనేయులు, రామచంద్ర, మల్లాగుండ్ల కొండారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

యాడికి: స్థానిక నం:3 గ్రామ సచివాలయంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, ఈఓపీఆర్డీ వెంకటేశ్వర్లు సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. సచివాలయ ఆవరణలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. ఈఓ ఎర్రిస్వామి, ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, ఎంపీటీసీ సభ్యుడు వెంకటనాయుడు, నాయకులు నాగరాజు, రామ్మోహన్, మండల జేసీఎస్ కన్వీనర్ శివప్రసాద్, జేసీ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

పెద్దవడుగూరు: స్థానిక సచివాలయం–1 వద్ద సర్పంచ్ గూడూరు వరలక్ష్మీ అధ్యక్షతన మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.జెడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, ఎంపీపీ శ్రీదేవి, మండల కన్వీనర్ ఎద్దుల శరభారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పాశం రంగస్వామియాదవ్ గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. తహసీల్దార్ నాగభూషణ, నాయకులు శేషారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ వేణుగోపాల్, శేఖర్, శ్రీరాములు పాల్గొన్నారు.

తాడిపత్రిటౌన్: పెద్దపప్పూరు మండలం అమ్మలదిన్నెలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం ఉపాధిహామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వేమనాథరెడ్డి, ఎంపీపీ రామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని బస్టాండ్ వద్ద వైఎస్సార్‌సీపీ జండా ఎగరవేశారు. అశ్వత్థం ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమర్‌నాథరెడ్డి పాల్గొన్నారు.

తాడిపత్రిటౌన్: బ్రాహ్మణపల్లిలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. గ్రామంలో జేసీఎస్ కన్వీనర్ ఓబులరెడ్డి వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేశారు. సచివాలయంలో ఈఓఆర్‌డీ జిలాన్ భాషా సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. ఎంపీటీసీ ధనలక్ష్మి, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ పల్లె నాగేశ్వరెడ్డి, నాయకులు పాపిరెడ్డి, శివారెడ్డి, నాగార్జునరెడ్డి కార్యదర్శి సంధ్య పాల్గొన్నారు.

గార్లదిన్నె: కల్లూరు–3 గ్రామ సచివాలయ పరిధిలో ప్రజలకు నాలుగున్నరేళ్లలో రూ.22.6 కోట్లు లబ్ధి చేకూరినట్లు ఈఓఆర్డీ వెంకటలక్ష్మి పేర్కొన్నారు. కల్లూరు–3 గ్రామ సచివాల పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. నాయకులు బృందావన్ రామాంజనేయులు, మాబు, రవి, కోఆప్షన్ మెంబర్ బాబా యూనీస్ పాల్గొన్నారు.

నార్పల: చామలూరు గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ఎంఎస్‌ఎంఈ డైరెక్టర్ నిట్టూరు రఘునాథ్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, ఎంపీపీ నాగేశ్వరావు, సొసైటీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మిద్దె కుళ్లాయప్ప, వైస్ ఎంపీపీ మల్లేశ్వరయ్య, సర్పంచు స్వప్న, నాయకులు సూరి, రాజారెడ్డి, రవి, రాము తదితరులు పాల్గొన్నారు.

శింగనమల: పేదలకు సంక్షేమ పథకాలందించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ సారథిగా నిలిచారని మాజీ ఎమ్మెల్సీ శమంతకమణి, ఏపీ నాటక అకాడమీ చైర్‌పర్సన్ ప్రమీల అన్నారు. మంగళవారం సీ.బండమీదపల్లిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయంలో లబ్ధిదారుల జాబితా విడుదల చేశారు. అనంతరం గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను అవిష్కరించారు. డీసీఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఎన్వి నారాయణ, సర్పంచ్ సరోజమ్మ, ఎంపీటీసీ రేణుకమ్మ, నాయకులు అశోక్, నరసింహ రెడ్డి, రామకృష్ణారెడ్డి, వెంకటప్ప పాల్గొన్నారు.



చామలూరులో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరిస్తున్న జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, నాయకులు

రాష్ట్రాభివృద్ధి కోసం జగనన్నే రావాలి

• ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

బుక్కరాయసముద్రం: రాష్ట్రాభివృద్ధి కోసం జగనన్నే రావాలని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సచివాలయం–1లో సర్పంచ్ పార్వతి అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పెద్దమ్మ గుడిలో ఎమ్మెల్యే పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగనన్న అధికారంలోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. గత ప్రభుత్వంలో ఎప్పుడైనా ఎమ్మెల్యేలు ప్రజల ఇళ్ల వద్దకు ఒక్కసారైనా వెళ్లి సమస్యలు తెలుసుకున్నారా అంటూ ప్రశ్నించారు. జగనన్న ప్రభుత్వంలో సర్పంచ్ మొదలుకుని ఎమ్మెల్యే, మంత్రులు, ఎంపీలు, ప్రజల ఇళ్ల వద్దకు వెళ్లి సంక్షేమ లబ్ధిని తెలియజేయడంతోపాటు సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నారన్నారు. జగనన్న ఆశీస్సులతో నియోజకవర్గంలోని చెరువులు చెరువులు నింపేలా చర్యలు చేపట్టామన్నారు. బీకేఎస్ సచివాలయ పరిధిలో ప్రజలకు రూ.40 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. ఎంపీపీ సునీత, జెడ్పీటీసీ భాస్కర్, సొసైటీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, మండల కన్వీనర్ అంకే నరేష్, వైస్ ఎంపీపీ రామగోపాల్, ఎంపీటీసీ కాలువ వెంకట లక్ష్మి, శిరీజ, ఉప సర్పంచ్ వరలక్ష్మి, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు గువ్వల రాజశేఖర్‌రెడ్డి, ఆలూరి రమణారెడ్డి, కొత్తపల్లి నాగలింగారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, పూల నారాయణస్వామి, ముత్యాలశీన, చికెన్ నారాయణస్వామి, బుల్లే నారాయణస్వామి, కొండమ్మ, బుల్లే నారాయణస్వామి, చేపల రమణ, చంద్రమోహన్, మల్లికార్జున, పురుషోత్తం, బూసీ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

• ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



రాయలచెరువులో వలంటీర్లు, సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

యాడికి: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలని సచివాలయ సిబ్బంది, వలంటీర్లను ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయన కొట్టాలపల్లె, తిమ్మాపురం, వేములపాడు, రాయలచెరువు, కూర్మాజీపేట, రామరాజుపల్లెలో పర్యటించారు. ఆయా గ్రామాల్లోని సచివాలయాల్లో సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ఆరా తీశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యలతో వచ్చే ప్రజలను సచివాలయాల చుట్టూ తిప్పకుండా వెంటనే సమస్యలు తీర్చాలన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లోని వైఎస్సార్‌సీపీ నాయకుల ఇళ్ల వద్దకు వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

అర్హులైన ప్రతి జర్నలిస్ట్‌లకు 3 సెంట్ల ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని ప్రభుత్వం జీఓ జారీ చేసిన సందర్భంగా వేములపాడులో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే జర్నలిస్టులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న మాట చెబితే ఖచ్చితంగా నెరవేరుస్తాడని, మండలంలోని వర్కింగ్ జర్నిస్టులందరికీ ఇళ్ల పట్టాలు అందిస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యేను జర్నలిస్టులు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. తహసీల్దార్ బాలమ్మ, ఈఓపీఆర్డీ వెంకటేశ్వర్లు, వేములపాడు సర్పంచు ఓంకారమ్మ, యాడికి ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, సీనియర్ నాయకులు బాలా రమేష్‌బాబు, భోగాతి బ్రహ్మానందరెడ్డి, నాయకులు ప్రసాద్‌రెడ్డి, సాంబశివుడు, అమర్‌నాథరెడ్డి, రమానందరెడ్డి, రసూల్, నాగేష్, జగదీష్‌చౌదరి, రవికాంత్, శివయ్య, రషీద్, మల్లికార్జున, రంగనాయకులురెడ్డి పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో ఏపీ అభివృద్ధి పథం



పోస్టర్లను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్ తదితరులు



జగనన్న ప్రగతి పథం పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

• ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుంతకల్లు: జగనన్న నాయకత్వంలో ఏపీ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనిస్తోందని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈనెల 18న విజయవాడలో వైఎస్సార్‌సీపీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో తలపెట్టిన జగనన్న ప్రగతి పథం కార్యక్రమం పోస్టర్లను ఎమ్మెల్యే మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా 15 వేల పైగా సచివాలయాలు, 10,770కి పైగా రైతు భరోసా కేంద్రాలు, 10,032 విలేజ్ క్లినిక్‌లు, 552పైగా అర్బన్ హెల్త్ సెంటర్లు నిర్మించారన్నారు. అలాగే 3లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన ఘనత ఒక్క జగనన్నకే దక్కుతుందని స్పష్టం చేశారు. ఇక సామాన్యుడి అభ్యున్నతి కోసం నవరత్నాల పథకాలను అమలు చేశారన్నారు. విజయవాడలో జరిగే జగనన్న ప్రగతి ర్యాలీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్‌రెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ జీ.దేవేంద్రప్ప, నాయకులు వెంకటరామిరెడ్డి, శ్రీనివాస్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ప్రగతి పథం ర్యాలీ జయప్రదం చేయండి

తాడిపత్రి అర్బన్: ఈనెల 18న విజయవాడలో తలపెట్టిన జగనన్న ప్రగతి పథం ర్యాలీని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పిలుపునిచ్చారు. ఐటీ విభాగం సభ్యుడు రాఘవరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే తన నివాసంలో ర్యాలీ పోస్టర్లను విడుదల చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఐటీ విభాగం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ర్యాలీలో నియోజకవర్గంలో నుంచి వైఎస్సార్‌సీపీ శ్రేణులు పెద్దసంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం పట్టణాధ్యక్షుడు మనోజ్, నాయకులు కేశవరెడ్డి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమాభివృద్ధి



కనంపల్లిలో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ



కనంపల్లిలో తారు రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జొన్నల గడ్డ పద్మావతి, ఆలూరు సాంబశివారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ

• ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

గార్లదిన్నె: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. మంగళవారం పాపినేపాళ్యం, తిమ్మంపేట, కనంపల్లిలో ఎమ్మెల్యే ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మతో కలిసి గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలో ఆయా కుటుంబాలకు అందిన లబ్ధిని వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దేశంలో ఎక్కడ లేని విధంగా సచివాలయ, వలంటీర్ వ్యవస్థలు ఏర్పాటు చేసి ప్రజల గుమ్మం వద్దే సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో జగనన్న స్వర్ణయుగాన్ని తలపిస్తోందన్నారు. పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా జయలక్ష్మి అనే మహిళ నూతనంగా నిర్మించుకున్న ఇంటిని ప్రారంభించారు.

కనంపల్లిలో తారు రోడ్డు ప్రారంభం...

కనంపల్లిలో రూ.2 కోట్లతో నిర్మించిన తారు రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. కనంపల్లి నుంచి ఏకులనాగేపల్లి వరకు దాదాపు 4 కిలో మీటర్లు వరకు తారు రోడ్డు నిర్మించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

అనంతరం గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మించిన వ్యవసాయ గోదామును ప్రారంభించారు. ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, మాజీ చైర్మన్ వీరాంజనేయులు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి, తిమ్మంపేట సర్పంచు భార్గవి, ఉప సర్పంచు రామాంజులరెడ్డి, ఎంపీటీసీ గీతా భవాని, ఎంపీపీ వెంకటనారాయణ, జంబులదిన్నె సొసైటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, పాలిఏకరి కార్పొరేషన్ డైరెక్టర్ పరంధామ, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి మిద్దె కుళ్లాయప్ప, డీఈ భాస్కర్ రెడ్డి, ఏఈ పాండు రంగారెడ్డి, ఏడీసీసీ బ్యాంకు జీఎం సురేఖరాణి, జంబులదిన్నె సొసైటీ డైరెక్టర్లు వెంకటశివారెడ్డి, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

సాక్షి నెట్‌వర్క్ : పెద్దపప్పూరు, తాడిపత్రి, యాడికి, గుత్తి, పెద్దవడుగూరు గ్రంథాలయాల్లో మంగళవారం గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా వక్తలు గ్రంథాలయాల ప్రాముఖ్యతను తెలియజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారులు శంకర్, రవికుమార్‌నాయుడు, మధుసూదన్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

గుంతకల్లు: జేవీవీ ఆధర్వంలో పట్టణంలోని డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఈఐ రాజాబాబు, సీఐ గణేష్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు. జేవీవీ వ్యవస్థాపక అధ్యక్షుడు వీ.గంగరాజు, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరిప్రసాద్‌యాదవ్, ఉపాధ్యాయులు శంకరయ్య, ఉమామహేశ్వరరావు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా గ్రంథాలయాధికారి పీ.కమ్మన్న ఆధ్వర్యంలో బాలల దినోత్సవం నిర్వహించారు. జూనియర్ కళాశాల అధ్యాపకుడు వెంకటేశ్వర్లు, వన్‌టౌన్ ఎస్ఐ మురారిబాబు, ప్రముఖ చిత్రకారుడు శ్రీధరన్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే పట్టణంలోని రైల్వే హైస్కూల్‌లో బాలల దినోత్సవం నిర్వహించారు. సీనియర్ డీపీఓ జయశంకర్‌చౌహాన్, ప్రిన్సిపాల్ మధుసూదన్ నెహ్రూ సేవలను కొనియాడారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

బుక్కరాయసముద్రం: వెంకటాపురం, దయ్యాలకుంటపల్లిలో బుధవారం ఉదయం 8 గంటలకు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ అంకే నరేష్ తెలిపారు. ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

శింగనమల: పెరవలి సచివాలయంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మండల కన్వీనర్ నగేష్ తెలిపారు. ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి హాజరవుతారని, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

ముగ్గురికి గాయాలు

గుత్తి: కొజ్జేపల్లిలో పొలం తగాదా విషయంపై మంగళవారం జరిగిన ఘర్షణలో ముగ్గురికి గాయాలయ్యాయి. వివరాలు..గ్రామానికి చెందిన రమేష్, సురేష్ కుటుంబాల మధ్య కొంత కాలంగా పొలం తగాదా నడుస్తోంది. ఉదయం రమేష్ పొలం వద్ద ఉండగా సురేష్ అక్కడికి వెళ్లి గొడవ పెట్టుకున్నాడు. ఈ క్రమంలో ఇరువురి మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. సురేష్ కట్టెతో రమేష్‌పై దాడి చేశాడు. అడ్డు వచ్చిన అతని సోదరుడు హరి, వదిన వేదవతిపై కట్టెతో దాడి చేసి గాయపరిచాడు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మహిళకు తీవ్ర గాయాలు

గుత్తి: కాశేపల్లి టోల్‌ప్లాజా వద్ద మంగళవారం ఓ మహిళ బైక్‌పై నుంచి కింద పడి తీవ్రంగా గాయపడింది. నంద్యాల జిల్లా పెద్ద పూజార్లకు చెందిన మనీషా మరో వ్యక్తితో కలిసి బైక్‌పై అనంతపురం బయలుదేరింది. టోల్ ప్లాజా వద్ద జారి కింద పడటంతో తీవ్ర గాయాల పాలైంది. హైవే అంబులెన్స్‌లో ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

గార్లదిన్నె: కల్లూరులో 44వ జాతీయ రహదారిపై సోమవారం రాత్రి 11 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి.108 సిబ్బంది తెలిపిన వివరాలు.. కల్లూరుకు చెందిన గౌతమ్, దివాకర్ బైక్‌లపై వస్తూ ఎదురెదురుగా ఢీకొన్నారు. గాయపడిన వారిని 108లో అనంతపురం తరలించారు.

సంక్షిప్త సమాచారం

నెట్టికంటుడి హుండీ ఆదాయం రూ.31.90 లక్షలు

గుంతకల్లు రూరల్: ప్రముఖ పుణ్యక్షేత్రం కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానానికి హుండీ కానుకల లెక్కింపు ద్వారా రూ.31.90 లక్షల ఆదాయం లభించినట్లు ఈఓ పట్టెం గురుప్రసాద్ తెలిపారు. భక్తులు హుండీ ద్వారా సమర్పించిన కానుకల లెక్కింపు మంగళవారం ఆలయంలో చేపట్టారు. 49 రోజులకు గాను హుండీ ద్వారా రూ.31,90,581, అన్నదాన హుండీ ద్వారా రూ.42,438 వచ్చిందని ఈఓ తెలిపారు. ఆర్టీసీ సేవాసమితి సభ్యులు, బళ్లారికి చెందిన వీరభద్రసేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్ట్

తాడిపత్రిటౌన్: చల్లవారిపల్లి సమీపంలోని ముళ్లపొదల్లో మంగళవారం రాత్రి పేకాట ఆడుతున్న నలుగురిని ఎస్ఐ గౌస్‌మహ్మమద్ అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.29,060 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

తాడిపత్రి అర్బన్: పట్టణంలోని పలుచోట్ల పేకాట ఆడుతున్న 14 మందిని అరెస్టు చేసినట్లు సీఐ హమీద్‌ఖాన్ తెలిపారు. నిందితుల నుంచి రూ.23,560 నగదు స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరుపరిచామన్నారు.

గుడికట్ల సంబరాలు జయప్రదం చేయండి

శింగనమల: ఈనెల 19న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగే గుడికట్ల సంబరాలు విజయవంతం చేయాలని కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోరంపల్లి ఆంజనేయులు కోరారు. మంగళవారం శింగనమల రామాలయంలో సంబరాల పోస్టర్లను విడుదల చేశారు.